ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం: 72

# ఆత్మ సంబంధమైన , బైబిలులోని ఇశ్రాయేలును గూర్చిన మర్మము

(The mystery about the Spiritual, Bibilical i s r a e l - 7 2 )

"సహోదరులారా, మీ దృష్టికి మీరే బుద్ధిమంతులమని అనుకొనకుండునట్లు. ఈ మర్మము మీరు తెలిసికొనగోరుచున్నాను. అదేమనగా, అన్యజనుల ప్రవేశము సంపూర్ణమగువరకు ఇశ్రాయేలునకు కఠినమనస్సు కొంతమట్టుకు కలిగెను.. అని వ్రాయబడినట్లు ఇశ్రాయేలు జనులందరును రక్షింపబడుదురు." (రోమా 11:25-26).

దేవుని యొక్క ప్రవక్త దీనిని గూర్చి ఏమి చెప్పాడో వినండి: బైబిలు చెప్పింది, ఇశ్రాయేలీయులందరు రక్షించబడతారు. ఇప్పుడు శరీరాను సారమైన ఇశ్రాయేలు కాదు, కాని అత్మానుసారమైన ఇశ్రాయేలు. ఏలయనగా వరములు మరియు పిలుపులు మారుమనస్సుతో ప్రమేయములేనివి. (రోమా 9:6-13:11:29) బైబిలు చెప్పునది అదేకాదా? మంచిది. ఇశ్రాయేలీయులందరు రక్షింపబడుదురు. వారిలో ప్రతి ఒక్కరూ రక్షింపబడుదురు. మనము ఇశ్రాయేలుగా ఎలా మారతాము? క్రీస్తులో చనిపోయిన వారమై, అబ్రహాము యొక్క సంతానమును తీసుకొనుచున్నాము. మరియు వాగ్దానము ప్రకారము వారసులమై యున్నాము. (గలతీ 3:29).

పౌలు అన్నాడు, బాహ్యమునుకు యూదుడైనవాడు యూదుడు కాదు, కాని అంతరంగమందు యూదుడైనవాడే యూదుడు. (వాగ్దానము చేయబడినవారు) మరియు మనము అబ్రాహాము యెక్క సంతానమైయున్నాము. క్రీస్తు యందలి వాగ్దానము ద్వారా, ఆయనను మన వ్యక్తిగతమైన రక్షకుడిగా అంగీకరించుటద్వారా, (రోమా 2:28-29), (1) రోమా 11:25-32 మరియు గలతీ 3:27-29 ను బ్రదర్ బ్రెన్‌హాం సూచించున్నాడు.

మరి విశేషముగా 29 వచనము. మీరు క్రీస్తులో యున్నట్లేతే, అప్పుడు మీరు అబ్రహాము యేక్క సంతానమైయుండి, మరియు వాగ్దానము ప్రకారము వారసులైయున్నారు.".



రోమా 2:28-29లో ఇంకా ముందుకు మనము చదువుతాము. ఏలయనగా బాహ్యమునకు యూదుడైన వాడు యూదుడు కాదు? శరీరమందు బాహ్యమైన సున్నతి సున్నతి కాదు. అయితే అంతరంగమందు యూదుడైనవాడే యూదుడు, మరియు సున్నతి హృదయ సంభంధమైనదై ఆత్మయందు జరుగునదే కాని అక్షరము వలన కలుగునదికాదు. అట్టివానికి మెప్పు మనుష్యుల వలన కలుగదు, దేవుని వలననే కలుగును. దయచేసి అ.కా. 7:51కూడా చదవండి, మరి విశేషముగా ఫిలిప్పి3:3. ఎందుకనగా శరీరమును ఆస్పదము చేసికొనక దేవుని యొక్క ఆత్మ వలన ఆరాధించుచు,

క్రీస్తు యేసునందు అతిశయ పడుతున్న మనమే సున్నతి ఆచరించువారము, గ్రీకు మాటలో "ద్వితియోపదేశకాండము",అనగా భావము "రెండు భిన్నమైన చట్టములు" అనే దేవుడు కలిగియున్నది. రెండు భిన్నమైన చట్టములు, ఒకటి జీవనియమము, మరియు మరోకటి. మరణనియనుము. దేవుడు రెండు నియమములను కలిగియున్నాడు.ఆయనను వెంబడించుట,ఆయనను సేవించుట, ఆయనను ఆరాధించుట జీవమైయున్నది, దానిని నిరాకరించుట మరణమై యున్నది. అక్కడ దేవునిలో రెండు నియమములున్నవి. ఇప్పుడు, నియమములలో ఒకటి సీనాయి పర్వతము నొద్ద ప్రపంచము ఎరుగునట్లు చేసింది. దేవుడు ధర్మశాస్త్రమును మోషేకు మరియు ఇశ్రాయేలుకు ఇచ్చాడు. (నిర్గమ 19), ధర్మశాస్త్రము వారికి సహాయము చేయునని కాదు, అయితే ధర్మశాస్త్రము వారు పాపులై యున్నారని వారిని ఎత్తి చూపించినది. (రోమా 7:7-25) పాపము అనగా ఏమిటో తెలియని సమయము వరకు, వారు ధర్మశాస్త్రమును కలిగియుండిరి. జరిమానా లేకుండా అక్కడ ఏ చట్టమును లేదు. జరిమానా లేని చట్టము చట్టముకాదు, కాబట్టి అందుచేత, ధర్మశాస్త్రమును మీరుటయే పాపము, మరియు పాపము వలన జీతము మరణము (రోమా 6:21), కాబట్టి దేవుడు వారికి ధర్మశాస్త్రము నిచ్చాడు. అక్కడ వారికి ఏ దోషము లెక్కించబడలేదు. అక్కడ నీవు గంటకు ఇరవైమైళ్ళు వెళ్ళవచ్చునని చట్టము యున్నట్లైతే, అప్పుడు నీవు గంటకు ఇరవైమైళ్ళు వెళ్ళవచ్చు. అయితే, అక్కడ నీవు అది చేయరాదని చట్టము యున్నట్లైతే, అప్పుడు అక్కడ చట్టము యున్నట్లైతే, దాని వెనుక ఒక జరిమానా యున్నది.

ఇప్పుడు, మరణనియమము సీనాయి పర్వతము మీద ఇవ్వబడిన ఆజ్ఞలై యున్నవి. మనిషి ఒకపాపియై యున్నాడని అవి చెప్పినవి, మరియు దేవుని నియమమును అతిక్రమించితే, అతడు మరణిస్తాడు. అయితే అక్కడ ధర్మశాస్త్రములో రక్షణలేదు. అది కేవలము నిన్ను జైలులో పెట్టు పోలీసువాడై యున్నాడు. అది నిన్ను బయటకు తెచ్చుటకు దానిలో ఏమియులేదు. కాని తరువాత ఆయన మరోక చట్టమును ఇచ్చాడు.అది కల్వరి పర్వతమైయున్నది.అక్కడ పాపము యేసుక్రీస్తులో లెక్కించబడియున్నది.మరియు అక్కడ జరిమానా చెల్లించబడింది.చట్టము లేకుండా కాదు.కాని కృప ద్వారా నీవు రక్షించబడ్డావు,దేవుని యొక్క కృప ద్వారా,దేవుని యొక్క ముందు నిర్ణయము.నీ పట్ల దేవుని ముందు జ్ఞానము (ఎఫెసీ 2:8-10)

ఇప్పుడు,మనము ఆరెండు నియమములను చూస్తాము ద్వితియోపదేశ కాండము రెండు నియమములను గూర్చి మాట్లాడుతుంది.ఒక మరణ నియమము, మరొకటి జీవ నియమము.

అక్కడ రెండు నిబంధనలు ప్రజలకు ఇవ్వబడియున్నవి.వాటిలో ఒకటి ఆధాముకు ఇవ్వబడిన షరతులమీద నిబంధన,"నీవు దీనిని చేసినట్లైతే, మరియు నీవు దానిని చేయకూడదు"..కాని ఆ చట్టము విచ్ఛిన్నము చేయబడింది. ఆదాము మరియు హవ్వలు ఏదెను తోటలో దానిని విచ్ఛిన్నము చేశారు.(అది.(3 1-13) తరువాత దేవుడు రెండవ నిబంధనను చేశాడు. దానిని అబ్రహామునకు ఇచ్చాడు, మరియు చట్టము షరతులులేనివి అది నీవు ఏమి చేస్తావో లేక నీవు ఏమి చేసియున్నావో అదికాదు,ఆయన అన్నాడు. నేను ఇదివరకే దానిని చేశాను. (ఆది 13: 14-18).అది కృపయైనది;అది జీవనియమమైయున్నది. (రోమా 8:1-2),దేవుడు దానిని అబ్రహామునకు మరియు ఆయన సంతానమునకు చేశాడు. బైబిలు చెప్పియున్నట్లుగా, అది అంతయూ అబ్రహాము యొక్క సంతానము. ఇశ్రాయేలీయులందరు రక్షించబడతారు.పౌలు చెప్పియున్నట్లుగా,దాని భావము యూదులు అని కాదు.అది బాహ్యమైన ఇశ్రాయేలా లేక అంతరంగమందు ఇశ్రాయేలా బాహ్యమైన వారు లైంగిక వాంఛ ద్వారా ఇస్సాకు పిల్లలు, కాని దేవుని యొక్క నియమము. క్రీస్తు ద్వారాయై యున్నది.వారే అబ్రాహాము యొక్క



రాజసంతానము,అదేశమనగా కృప ద్వారా ఇశ్రాయేలీయులందరూ రక్షించబడతారు. అంతమట్టుకే,క్రీస్తులో యున్న వారందరూ రక్షించబడతారు.దేవుని యొక్క రెండవ నిబంధన.దాని ఈ విషయములన్నియు క్రీస్తులో ముందు ఛాయగా చూపబడినవి. (2)

ప్రశ్న:క్రీస్తు వచ్చిన తరువాత పుట్టిన యూదులందరూ రక్షించబడతారా,అది సత్యమేనా?లేదు, ఎవరును రక్షించబడరు,జగత్తు పునాదికి ముందే గొర్రెపిల్ల జీవగ్రంథములో పేర్లు కలిగిన వారు మాత్రమే, వాళ్ళు యూదులైన లేక అన్యులైనా. అంతమట్టుకే,ఆ మర్మమును గ్రంధము పట్టుకొనియున్నది.ఆ గ్రంధము ఇప్పుడే తెరవబడుచున్నది. ప్రతి ఒక్కరి పేరు కాదు, కాని ఆ గ్రంధము యొక్క మర్మము ఏమిటనగా, అది పేర్లను పిలుచుటయై యున్నది. నీవు ఇప్పుడు దానిని గ్రహిస్తావా?

ఆ గ్రంథము ఈలాగు చెప్పటలేదు. "ఇప్పుడు," ఇప్పుడు, ఈ సంఘకాలములో లీవేల్ రక్షించబడవలసియున్నది, లేక, ఆర్మన్ నెవిల్.... లేదు, ఆ రీతిగా చెప్పుట లేదు. అది కేవలము మర్మమును చూపుచున్నది. అది ఏమైయున్నదో దాని మర్మము చూపుచున్నది. కాని మనము, మనకై మనము, విశ్వాసము ద్వారా దానిని నమ్ముతాము.

ఎవరో అన్నారు, బాగుంది,అక్కడ నేను దానిని ప్రయత్నము చేయు అవసరము లేదు. బ్రెన్హాం సోదరుడు చెపాడు. జఫర్సన్విల్ నుండి ఒక్కరు మాత్రమే రక్షిచబడగలరు. ఇప్పుడు, చూడండి, అది ఒక ఉపమానమును చూపుచున్నది. అది అది కాదు. అక్కడ వేలమంది రక్షించబడవచ్చును. నాకు తెలియదు. ప్రతి ఒక్కరు రక్షించబడాలని నేను కోరతాను. కాని, చూడు, నాకు తెలియదు. అయితే నేను ఈ రీతిగా దానిని నమ్ముతాను. ఆ ఒక్కడిని నేనే. నీవును నీ కోరకు అలాగుననే నమ్మాలి. అలాగు నీవు నమ్మని యెడల, అక్కడ నీ విశ్వాసములో ఏదో పొరపాటు యున్నది. నీవు ఏమి చేస్తున్నావో నీకు నిశ్చయత లేదు.

నీవు రక్షించబడ్డావో లేదో నీకు తగినంత నిశ్చయత లేనపుడు, నీకు మరణము యొక్క సముఖములోనికి ఎలా నడిచి వెళ్ళగలవు? అక్కడ పడియున్న చచ్చుపడిన మనిషితో, గ్రుడ్డివాడిగా మెలికలు తిరిగిన మనిషితో ఏలాగు నీవు యెహోవా

ఈలాగు సెలవిచ్చుచున్నాడు అని చెప్పగలవు? చిన్న చల్లగా బిగదీసుకొని పోయిన అక్కడ యుంచబడిన శరీరము ముందు నీవు ఎలా నిలబడగలవు. అది చనిపోయి ఎన్నో గంటలయినది. అక్కడ చల్లగా బిగదీసుకొనిపోయి ఉంచబడినది. యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. నీ పాదములపై లేచి నిలబడుము, అని చెప్పగలవా? నీవు ఏమి మాట్లాడుచున్నావో ఎరుగవలసియున్నది. చూడు?

బాగుంది, నీవుంటావు, మరణము సమస్తమును లాగివేసింది. అది అంతయూ సమాప్తమైనది. అవును కానీ దేవుని వాక్యము బయలుపర్చబడినప్పుడు మరియు అది దేవుడైయున్నాడని నీవు తెలుసుకొన్నప్పుడు, అది పరిస్థితులను మార్చివేస్తుంది. అది నిజము. ఇప్పుడు, యూదులందరూ రక్షించబడరు. లేదండి! వారందరు రక్షించబడరు. కేవలము వారే......

అతడు యూదుని గూర్చి మాట్లాడుచున్నప్పుడు.... వారు వెళ్ళిపోయిన తరువాత అది వారికి ఇవ్వబడిన ఒక పేరుయైయున్నది. నెబుకద్నెజరు. మొదటిగా వారిని యూదులని పిలిచాడు. కారణము. యూదా గోత్రము తీసుకొనబడింది, అప్పుడు యూదులను వారికి పేరు ఇవ్వబడింది. ఇప్పుడు, దానికి కారణము వారు యూదయనుండి వచ్చియున్నారు. కాని ఇపుడు, ఇశ్రాయేలు అనగా భిన్నమైనవారు.. ఇశ్రాయేలు మరియు యూదుడు అనగా వారు మొత్తానికి భిన్నమైనవారు ప్రతి యూదుడు ఇశ్రాయేలీయుడు కాదు, చూడండి, కాదు, అతడు కేవలము ఒక యూదుడు, యూదులందరు రక్షించబడతారని పౌలు చెప్పాడు. ఎందుకు? ఇశ్రాయేలు యొక్క పేరు అది వెనుక నుండి విమోచనా నామమైె యున్నది. ఇశ్రాయేలు అంతయూ రక్షించబడతారు, కాని యూదా మతము వారందరూ కాదు, సరిగ్గా అన్యజనులవలె.... వేలకొలదిసార్లు వేలకొలది ప్రజలు ఇంకా అక్షరానుసారముగా కోట్లమంది ఈ సంస్థలలో యున్నవారు, వారు క్రీస్తుయొక్క సంఘమని క్రైస్తవులని అలాటి పేర్లతో పిలువబడుచున్నారు. దానికి ఒక్క అర్థము లేదు, దాని భావము వారు రక్షించబడతారని కాదు. ప్రజలంటారు, "ఇప్పుడు, నీవు తప్పక దీనికి గాని దానికి గాని చెందాలి. లేక ఈ సంస్థకు, ఫలానా సంస్థకు చెందాలి అని అంటారు. నీ పేరు మా గ్రంథములో లేకపోయినట్లైతే, నీవు తప్పిపోయినవాడవే, ఇప్పుడు "అది ఒక ఆచారము. అక్కడ నీవు రక్షించబడే ఒక



మార్గమున్నది, మరియు అది పొందగోరువానివలనైనను, ప్రయాసపడు వాని వలనైనను కాదు గాని, కరుణించు దేవుని వలనే ఆగును, (రోమా 9:14-23)

కాని రక్షించబడే ఒకే మార్గము. ప్రత్యక్షత ద్వారా ఆయనను ఎరుగుటయే! ఆయన స్వయముగా ప్రత్యక్ష సరచుకొనుటయే ఆయన సంఘము, అది ప్రత్యక్షత ద్వారా, దేవుడు నీకు బయలుపర్చిన వాక్యము యైయున్నది! ఆయన వాక్యమై యున్నాడు. అది బయలుపర్చబడినదని నీకు ఎలా తెలుసు? అది దానికై అది జీవిస్తు. అది నీ ద్వారా వ్యక్తపర్చుకుంటుంది. (4)

దేవుడు, తన ముందు జ్ఞానము ద్వారా, తన మహిమ కొరకు ఒక సంఘమును ముందుగా నిర్ణయించియున్నాడు, మరియు వారే రక్షించబడతారు. అది నిజము. ఇప్పుడు, నీ విశ్వాసము ఎంతగానో అక్కడ లంగరు వేయబడియున్నది....

నీవంటావు బాగుంది, నా విశ్వాసము అక్కడ లంగరు వేయబడింది. మరియు ఇప్పుడు ఎలాటి జీవితమును నీవు జీవించు చున్నావో చూడుము? నీవు చూడు, నీవు కనీసము దానికి సరిపోవు. నీ లంగరు తప్పు నీవు దానిని ఆ బండకు లంగరు వేయుటకు బదులుగా ఆసుక మీద వేశావు మొదటిగా వచ్చే అల దానిని త్రోసివేస్తుంది.. వాక్యము ఏదో నీకు బయలుపర్చబడనిమ్ము. "నా సంఘము దానిని భోదించదు!" అని అంటావు. అది చూపునదేమనగా నీవు ఆ బండమీద లంగరు వేయబడలేదు. నీవు ఇసుక మీద యున్నావు (మత్తయి 7:24-27; 16:13-19)

ఇప్పుడు (ఒక లక్ష నలబై నాలుగు వేలు) 1.44.00 మంది ముందుగా నిర్ణయించబడిన వారైయున్నారా? అవునండి! వారు ఇశ్రాయేలు, ఆత్మ సంబంధమైన ఇశ్రాయేలు కొంచెం ఆలోచించండి. వారిలో అక్కడ లక్షల మంది ఉన్నారు. ఇప్పుడు అక్కడ ఎంతమంది ఉన్నారో నాకు తెలియదు. నేను ఊహిస్తాను ఆ మొత్తం గుంపు, అయితే వారందరు రక్షింపబడరు. కారణమేమనగా వారు యూదయలో ఉన్నాను, దూరండి..

కాబట్టి ఇప్పుడు దీనిని గమనించండి : 1.44.000 వారు పరిశుద్ధాత్మ ద్వారా ముద్రించబడి ముందుగా ఎన్నుకొనబడిన వారైయున్నారా? - (ప్రకటన 7:2-8) ఆవునండి అది అక్షరాలా సత్యం! ఇప్పుడు, నీకు నచ్చినట్లు నీకు జవాబు

ఇవ్వకపోయినట్లైతే, ఎందుకు బహుశా నేను తప్పి ఉండవచ్చు. చూడండి. అది నేను శ్రేష్ఠమైన రీతిలో సరిగ్గా ఎరిగినంత మట్టుకై యున్నది. (3)

మరొక్కసారి అబ్రహాము యొక్క సంతానము ఎవరు? మనము అబ్రహాము యొక్క సంతానమైయున్నాము. కారణము మనము క్రీస్తులో చనిపోయినవారమై మనము అబ్రహాము  యొక్క సంతానమైయున్నాము. మరియు అదే ఒట్టుపెట్టుకొనిన వాగ్ధానము క్రింద ఆయన వారసులమైయున్నాము. మనము అబ్రహాము యొక్క సంతానమైయున్నాము, మరియు అతనికి ఇవ్వబడిన ప్రతి వాగ్ధానమునకు వారసులమై యున్నాము. కానీ పరీక్షలు వచ్చినప్పుడు, అపుడే మనము పడిపోతాము. కానీ నిజమైన అబ్రహాము యొక్క సంతానము పడిపోదని నమ్ముతున్నాను. వారు అబ్రహాము నిలబడినంత ధైర్యముగా మరియు నమ్మకముగా వారును నిలబడతారు.

మనుష్యులు తప్పిపోనివారు కాదు కానీ దేవుడు తప్పిపోడు. నీవు ఒక మనిషిమీద నీ మనస్సు ఉంచుతావు. అతడు ఒక పొరపాటు చేస్తాడు. బహుశా బుద్ధి పూర్వకంగా కాదు, కాని అతడు చేస్తాడు. దేవుడు అతడు దానిని చేయునట్లు అనుమతిస్తాడు. ఆ ప్రకారము ఆ మనిషిమీద నుండి నీ విశ్వాసాన్ని కదిలించి వేస్తాడు. మన విశ్వాసము మనుష్యుని యొక్క జ్ఞానము పైన లేదు గానీ యేసుక్రీస్తు యొక్క పునరుత్థాన శక్తిలో ఉన్నది. అక్కడే అబ్రహాము యొక్క నిజమైన సంతానము వారి యొక్క వాగ్ధానముతో విశ్రమిస్తారు. కారణమేమనగా పరిశుద్ధాత్మను పొందినపుడు మాత్రమే వారు అబ్రాహాము యొక్క సంతానముగా ఉండగలరు. (1 కొరింథి 12:13) అబ్రాహాములో ఉన్న అదే విశ్వాసము ఒక విశ్వాసిలోనికి వస్తుంది. (గలతీ 3:9)

ఏది సంబవించినప్పటికి లేక అది ఎంత వ్యతిరేకముగా ఉన్నప్పటికి లెక్కకాదు. ఒక విశ్వాసి తిన్నగా ముందుకు కథం తొక్కుతాడు. (5) ఒక మర్మమనగా, ముందుగా లేఖనములో దాగియున్న సత్యము, ఇపుడు దైవికముగా ప్రత్యక్ష పరచ బడియున్నది. ప్రత్యేక పరచబడినను ఒక సహజాతీతమైన గుణము ఇంకను అచట ఉంటుంది. గొప్ప మర్మములనగా.... నాల్గవది క్రొత్త నిబంధన సంఘము యూదులు మరియు అన్యులు కలిసి ఒక్కటిగా యున్న మర్మమైయున్నది. (ఎఫేసి 3: 1-11; రోమా 16:25; ఎఫెసి 6:19; కొలస్సి 4:3-6) గలతీ 6:15-16, "క్రొత్త సృష్టి పొందుటయే గాని సున్నతి



పొందుట యంచే మియు లేదు.. "పొందకపొవుట యందేమియు లేదు. ఈ పద్ధతి చొప్పున నడుచుకొనువారందరికి, అనగా దేవుని ఇశ్రాయేలునకు సమాధానమును కృపయు కలుగును గాక."

Reference

[1] Hebrews Chapter 6. Part 2" (57-0908E), par 437-438
[2] God's Choosen Place Of Worship" (65-0229), par 21-25
[3] Question & Answers on the Seals" (63-0324), par: 113-125
[4] Christ Is The Mystery of the god Reaveled" (63-0728), par 250, 252, 255
[5] "Possessing the Enemy Gate" (59-1108), par. 18-35
[6] "Is This the Sign Of the End. Sir (62-1230E), par: 244-248

Spiritual Building-Stone No. 72 (new 2018) from the Revealed Word of this hour, compiled by Gerd Rodewald, Friedenstr. 69, D-75328 Schomberg, Germany WWW.biblebelievers, de, Fax: (+49) 7235 33 06

There's coming one with a Message that's straight on the Bible, and quick work will circle the earth. The seeds will go in newspapers, reading mate- rial, until every predestinated seed of God has heard ft.. (Bro. Branham in "Conduct-Order-Doctrine", page. 724)

Daniel Kattupalli (p.o) kuntamukkala,
(via) mylavaram, krishna Dist, A.P. pin-521 230.
cell: 9553630188   email: dkattupalli@gmail.com